# కల్లూరు ప్రగతిపై సీడీఎంఏతో చైర్మన్ చర్చలు



**కల్లూరు, జూన్ 23 : ప్రజాజ్యోతి :** కల్లూరు సమగ్ర మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ తెలంగాణ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శ్రీదేవిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో చేపట్టాల్సిన పనులు అభివృద్ధి కార్యక్రమాలు మౌలిక వసతుల విస్తరణ పట్టణ ప్రజలకు మెరుగైన సేవల అందజేత, రహదారులు డ్రైనేజీలు పారిశుద్ధ్య సదుపాయాలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన నిధులను త్వరితగతిన మంజూరు చేయాలని చైర్మన్ నాయక్ కోరగా, సీడీఎంఏ శ్రీదేవి సానుకూలంగా స్పందించి ప్రభుత్వపరంగా అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కల్లూరు పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అభివృద్ధి పనుల అమలకు అవసరమైన ప్రతిపాదనలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని శ్రీదేవి పేర్కొన్నారు. ఈ భేటీ తో కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధి పనులు మరింత ఊతం లభించనుందని ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులో వచ్చే అవకాశం ఉందని స్థానిక ప్రజల ఆశాభావం వ్యక్తం చేశారు.


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం



బుధవారం | 24 | జూన్ | 2026 ◆ పేజీలు : 6





- ప్రతి శాఖ విజయాలు, ఉత్తమ పద్ధతులు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వివరాలతో సమగ్ర నివేదికలు రూపొందించాలి
- రోడ్డు ప్రమాదాల తగ్గుదలపై గత ఏడాదితో పోల్చి విశ్లేషణ చేయాలి
- గురుకులాల్లో ఒక్క సీటు కూడా ఖాళీగా ఉండకుండా చర్యలు తీసుకోవాలి
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక కొరత తలెత్తకుండా చర్యలు చేపట్టాలి
- ప్రతి శాఖ విజయగాథలు, ఉత్తమ ఫొటోలతో ఐదు రోజుల్లో ప్రత్యేక బుక్‌లెట్ సిద్ధం చేయాలి
- 99 రోజుల ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా ప్రత్యేక అధికారి

# 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి నివేదిక కార్యక్రమ విజయాలను కేస్ స్టడీలుగా నమోదు చేయాలి

## జిల్లా ప్రత్యేక అధికారి అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** 99 రోజుల ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికలో సాధించిన విజయాలను కేస్ స్టడీల రూపంలో నమోదు చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి, ఐటీ శాఖ సంయుక్త కార్యదర్శి, గనుల శాఖ ప్రత్యేక కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా ప్రత్యేక అధికారి అనుదీప్ దురిశెట్టి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత జిల్లా అధికారులతో 99 రోజుల ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక అమలుపై సమీక్షించారు. సమావేశంలో అన్ని శాఖల అధికారులు తమ శాఖల ద్వారా చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన విజయాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి, జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 99 రోజుల కార్యక్రమం విజయగాథలను గుర్తించి నమోదు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రతి శాఖ తమ విజయాలు, సాధించిన

మిగతా 2 లో...

# రఘునాధపాలెం గిరిజన గ్రామాలకు రూ.110 కోట్లు ఇవ్వండి



**కేంద్రానికి మంత్రి తుమ్మల లేఖ**

**వరద నీటి కాలువల నిర్మాణానికి నిధుల కోసం విజ్ఞప్తి**

- **37 పంచాయతీల్లో 28 ఏజెన్సీ, గిరిజన గ్రామాలు**
- **శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు లేఖ**

**రఘునాధపాలెం ప్రజా జ్యోతి** ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం లోని రఘునాధపాలెం మండలంలో ఏజెన్సీ, గిరిజన గ్రామ పంచాయతీలకు వరద నీటి కాలువలు, సమగ్ర డ్రైనేజీ వ్యవస్థల నిర్మాణం కోసం రూ.110 కోట్లు మంజూరు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత–జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు లేఖ రాశారు. సోమవారం రాసిన ఈ లేఖలో

మిగతా 2 లో...

# యానాది ముఠా గుట్టురట్టు

- 7 చోరీ కేసులు ఛేదించిన వి.యం బంజర పోలీసులు



**కల్లూరు, జూన్ 23: ప్రజాజ్యోతి** వరుస దొంగతనాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న యానాది ముఠా గుట్టును వి.యం బంజర పోలీసులు రట్టు చేశారు. నమ్మదగిన సమాచారం మేరకు లంకపల్లి గ్రామ శివారులోని ఓ తోటలో తలదాచుకున్న ముఠా సభ్యులను

మిగతా 2 లో...

# వామ్మో రహదారి మృత్యువుకు దారి.!

**వైరా జూన్ 23 : ప్రజా జ్యోతి** వైరా రింగ్ రోడ్డు సెంటర్ నుండి మదిర వైపు వెళ్లే రహదారి వందల వాహనాలతో రాకపోకలు జరుగుతున్నాయి. రోడ్డు గుంటలతో నిండి ఉంది వాహనాల రాకపోకలకు ప్రమాదంగా మారింది అస్తవ్యస్తంగా తయారైంది గత సంవత్సరం కాలం నుండి ఇదే విధంగా రహదారి ఉండటం ప్రజల్లో అసంతృప్తి నెలకొంది వైరా నుండి మధిర విజయవాడ జగ్గయ్యపేట నందిగామ ఆంధ్ర ప్రాంతానికి ప్రధాన రహదారిగా ఉన్న ఈ రోడ్డు గ్రీన్‌ఫీల్డ్ హైవే రోడ్డు ఏర్పడిన తర్వాత మరింత రద్ది పెరిగింది. వైరాలో నాలుగు రోడ్ల రింగులో సెంటర్లో వాహనాల రద్దీగా మారి ప్రమాదాలకు గురవుతున్నాయి. విపరీతమైన భారీ వాహనాల రాకపోకలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో రోడ్డు విపరీతంగా డ్యామేజ్ అవుతుంది. అయినప్పటికీ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తున్నారు. రెండేళ్ల క్రితం పూర్తి కావలసిన నాలుగు రోడ్ల నిర్మాణం ఇప్పటికీ కాలేదు, పాలకుల నిర్లక్ష్యం,అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. టూ వీలర్స్ ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందని భయంతో ఈ రోడ్ల మీద ప్రయాణం చేస్తున్నారు. అధికారులు కళ్ళు తెరిచి కనీసం రోడ్డుని మరమ్మతులు చేయించి ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని ప్రజలకు కోరుతు



న్నారు. ఈ నెల 30న ఖమ్మం జిల్లా చింతకాని మండలానికి వస్తున్న క్రమంలో ఆయన దృష్టికి ఈ విషయాన్ని చేరాలని ప్రజలు ఆశిస్తున్నారు ప్రతిపక్ష పార్టీలు ఈ విషయంపై ప్రభుత్వానికి గుర్తు చేయాలని ప్రజలకు కోరుతున్నారు.

## రఘునాథపాలెం గిరిజన గ్రామాలకు రూ.110 కోట్లు ఇవ్వండి



(మొదటి పేజీ తరువాయి...)

మండలంలోని డ్రైనేజీ సమస్యలను మంత్రి వివరించారు. మండలంలో మొత్తం 37 గ్రామ పంచాయతీలు ఉండగా, వాటిలో 28 ఏజెన్సీ, గిరిజన ప్రాంతాల పరిధిలోకి వస్తాయని మంత్రి తెలిపారు. వర్షాకాలంలో సరైన వరద నీటి కాలువలు లేక ఈ గ్రామాలు తీవ్ర నీటి నిల్వ, పారిశుధ్య సమస్యలను ఎదుర్కొంటున్నాయని, గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా వరద నీటి కాలువలు, సమగ్ర డ్రైనేజీ వ్యవస్థల నిర్మాణానికి సంబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధం చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఈ పనులకు రూ.110 కోట్లు అంచనా వ్యయం అవుతుందని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన తన నియోజకవర్గ పరిధిలోని ఈ గిరిజన ప్రాంతాలకు సరిపడా స్థానిక వనరులు లేనందున, గ్రామీణాభివృద్ధి లేదా గిరిజన ప్రాంత అభివృద్ధి పథకాల ద్వారా నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని తుమ్మల కోరారు. ప్రతిపాదిత పనులు ఈ గిరిజన ప్రాంతాల్లో పారిశుధ్యం, ప్రజారోగ్యం, జీవన పరిస్థితులు, మొత్తం మౌలిక సదుపాయాలను గణనీయంగా మెరుగుపరుస్తాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. డీపీఆర్‌తో పాటు గ్రామ పంచాయతీల జాబితాను లేఖకు జతచేస్తూ, నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించాలని కేంద్ర మంత్రిని ఆయన అభ్యర్థించారు.

## యానాది ముఠా గుట్టురట్టు

(మొదటి పేజీ తరువాయి...)

పోలీసులు పట్టుకుని విచారించగా పలు జిల్లాల్లో జరిగిన చోరీలకు సంబంధించిన సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పోలీసుల కథనం ప్రకారం, మాణికల వసంతరావు, పొన్నూరి రాంబాబు, మాణికల రమేష్, మాణికల సురేష్, పొన్నూరి కోటేశ్వరరావు, తుమ్మల శేఖర్‌లను ఈ నెల 23న అదుపులోకి తీసుకుని పంచుల సమక్షంలో విచారించారు. విచారణలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పలు దొంగతనాలకు పాల్పడినట్లు అంగీకరించారు. ముఠా సభ్యులు ముందుగా తాళం వేసి ఉన్న ఇళ్లను గుర్తించి, అర్ధరాత్రి సమయంలో తాళాలు పగులగొట్టి బంగారు, వెండి ఆభరణాలు, నగదు అపహరించినట్లు వెల్లడైంది. ఈ ముఠా ఏలూరు జిల్లా చిన్నంపేట, ఖమ్మం జిల్లా దుద్దెపూడి, సత్తుపల్లి, లంకపల్లి, కందుకూరు, అడవిమల్లెల గ్రామాల్లో మొత్తం ఏడు కేసుల్లో పాలుపంచుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసుల్లో లక్షల రూపాయల విలువైన బంగారు, వెండి ఆభరణాలు, నగదు చోరీకి గురైనట్లు దర్యాప్తులో తేలింది. ముఠా సభ్యుల వద్ద నుంచి రెండు మోటార్ సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టైన నిందితులు గతంలోనూ పలు చోరీ కేసుల్లో ముద్దాయిలుగా ఉన్నారని, వారి పేర్లపై వి.యం బంజర పోలీస్ స్టేషన్‌లో హిస్టరీ షీట్లు కూడా ఉన్నాయని పోలీసులు తెలిపారు. అయినప్పటికీ వారి ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో మళ్లీ చోరీలకు పాల్పడినట్లు గుర్తించారు. నిందితులపై భారతీయ న్యాయ సంహిత (BNS) సెక్షన్ 111 కింద ఆర్గనైజ్డ్ క్రైమ్ కేసు నమోదు చేయడంతో పాటు పీడీ యాక్ట్ కింద చర్యలు ప్రారంభించినట్లు పోలీసులు వెల్లడించారు. పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ నిందితులను రిమాండ్ నిమిత్తం సత్తుపల్లి కోర్టుకు తరలించారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం దిగ్విజయం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జూన్ 21 న ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన 12 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా నిరంతరాయంగా కృషి చేసిన ఖమ్మం ఆయుష్ మూడు విభాగాల ఆయుర్వేద, హోమియో ,యునాని వైద్యాశాలలో పనిచేస్తున్నటువంటి యోగా ఇంస్ట్రక్టర్లను ఎన్ ,శ్రీకాంత్ టి , ప్రసన్న, ఎల్ , ఝాన్సీలక్ష్మి , s. లెనిన్, సంధ్యారాణి గార్లను ఖమ్మం జిల్లా ఆయుష్ డి పి ఎం ని అభినందించి సత్కరించారు ఈ కార్యక్రమం లో ఆయుష్ వైద్యులు డా వై, ఉపేందర్ , డా బి, సుధాకర్,ఫార్మాసిస్ట్ జి,వీరయ్య, పి, సూర్యకల, ఎం ఎన్ ఓ పి, క్రాంతి రాణా,ఎస్సీ సి ఎస్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి నివేదిక కార్యక్రమ విజయాలను కేస్ స్టడీలుగా నమోదు చేయాలి



(మొదటి పేజీ తరువాయి...)

ఫలితాలు, ఉత్తమ పద్ధతులు,ప్రజలకు కలిగిన ప్రయోజనాలను సంక్షిప్తంగా పొందుపరుస్తూ నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి శాఖ నివేదికలో స్పష్టమైన వివరాలు ఉండాలని,ఇతర జిల్లాల్లో అమలు చేయదగిన ఉత్తమ పద్ధతులను ప్రత్యేకంగా పేర్కొవాలని తెలిపారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు, వాటి ప్రస్తుత స్థితి, పరిష్కార వివరాలను కూడా నివేదికల్లో పొందుపరచాలని సూచించారు. పాలేరు నియోజక వర్గంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో అందిన దరఖాస్తులు, పరిష్కరించిన సమస్యలు, పెండింగ్ దరఖాస్తుల వివరాలతో ప్రత్యేక నివేదిక సిద్ధం చేయాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు, బ్లాక్ స్పాట్‌ల సవరణ చర్యల వల్లమరణాల సంఖ్యలో వచ్చిన తగ్గుదలను గత ఏడాది గణాంకాలతో పోల్చి చూపించాలని, ప్రమాదాల తగ్గుదల స్పష్టంగా ప్రతిబింబించేలా నివేదికలు రూపొందించాలని సూచించారు. జిల్లాలోని గురుకుల రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో ఒక్క సీటు కూడా ఖాళీగా ఉండకూడదని,నిరుపేదలు, అనాథలు,ఒంటరి తల్లిదండ్రుల పిల్లలకు ప్రాధాన్యత నిస్తూ ఖాళీ సీట్లను భర్తీ చేయాలని సూచించారు. మంచి విద్య పిల్లలకు జీవితాంతం ఉపయోగపడే గొప్ప బహుమతి అని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు టీజీఎంఐడీసీ, మన ఇసుక వాహనం ద్వారా ఉచిత ఇసుక సరఫరా చేస్తున్నామని, ఖమ్మంజిల్లాలో ఇసుక సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు.ప్రతి నియోజక వర్గంలో నాణ్యమైన ఇసుక బజార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుక కేటాయింపులు కూడా టీజీఎంఐడీసీ ద్వారా జరుగుతున్నాయని చెప్పారు.జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశానికి అన్ని శాఖలు తమ అవసరమైన ఇసుక ప్రతిపాదనలు పంపాలని సూచించారు.99 రోజుల ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికపై రూపొందించే బుక్‌లెట్‌లో ప్రతి శాఖ విజయ గాథలు, ఉత్తమ కేస్ స్టడీలు, థీమ్ వారీగా ఎంపిక చేసిన ఉత్తమ ఫొటోలను పొందుపరచాలని సూచించారు. బుక్‌లెట్ పరిమాణం కంటే నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఐదు రోజుల్లో బుక్‌లెట్ పూర్తి చేయాలని ఆదేశించారు.99 రోజుల కార్యక్రమంలో ప్రారంభమైన పనులకు సంబంధించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను కూడా బుక్‌లెట్‌లో చేర్చాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యాచరణకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో అధికారులు ఇప్పటివరకు అద్భుతంగా పనిచేశారని అభినందించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఖమ్మం జిల్లాలో 99 రోజుల ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికను విజయవంతంగా అమలు చేశామని తెలిపారు. మార్చి 6 నుండి మార్చి 15 వరకు నిర్వహించిన పరిశుభ్రత, ఫైల్ క్లియరెన్స్ కార్యక్రమంలో 11,326 ఫైళ్లను పరిష్కరించామని తెలిపారు. జిల్లాలోని 571 గ్రామాలు, 177 పట్టణ వార్డుల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.మాతృ మరణాల రేటును సున్నాకు తీసుకురావాలనే లక్ష్యంతో తల్లి ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. "ప్రతి ప్రసవం సురక్షితం" కార్యక్రమం ద్వారా హైరిస్క్ గర్భిణులను ముందుగానే గుర్తించి నిరంతర పర్యవేక్షణ తో సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా మొబైల్ ఎక్స్‌రే వాహనాల ద్వారా ప్రత్యేక శిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల నిర్మూలన కార్యక్రమాలు, రోడ్డు భద్రత చర్యలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు.బాలల భద్రత వారోత్సవాలు నిర్వహించి అన్ని విద్యాసంస్థల్లో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. 53 మంది అనాథ పిల్లలకు ఆధార్ కార్డులు, జనన ధృవీకరణ పత్రాలు, కుల ధృవీకరణ పత్రాలు, ఆరోగ్యశ్రీ కార్డులు అందించినట్లు తెలిపారు. జిల్లాలో నిర్వహించిన జాబ్‌మేళా ద్వారా 610 మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు.వ్యవసాయ వారోత్సవాలు నిర్వహించి రైతు భరోసా, నానో యూరియా వినియోగం, రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు, పంట అవశేషాల దహనం నివారణ,వ్యవసాయ యాంత్రీకరణ, ఆయిల్ పామ్ సాగు,ప్రత్యామ్నాయ పంటల సాగు, నేల ఆరోగ్య నిర్వహణపై విస్తృత అవగాహన కల్పించినట్లు తెలిపారు. అలాగే విద్యా వారోత్సవాలు, యువజన, క్రీడా వారోత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు. మహిళల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు,మునిసిపల్ కమీషనర్లు,తదితరులు పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

- **మధిర రూరల్ ఎస్సై విశ్వతేజ్**




**మధిర ప్రజా జ్యోతి** మండల పరిధిలోని వంగవీడు గ్రామంలో సర్పంచ్ సిద్దిపోగు ప్రసాద్ ఆధ్వర్యంలో వంగవీడు ప్రభుత్వ స్కూళ్లు నందు డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాం కి ముఖ్యఅతిథిగా మధిర రూరల్ ఎస్సై విశ్వతేజ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్ రాకెట్ మత్తుకు అలవాటు పడకుండా మంచిగా చదువుకోవాలి మంచి ప్రయోజకులు కావాలని ఎవరైనా డ్రగ్స్ గ్రామంలోకి వచ్చినట్లు సమాచారం వస్తే నాకు గాని మా పోలిస్ స్టేషన్ నెంబర్ పోన్ సమాచారం ఇవ్వగలరు యువతకు మంచి భవిష్యత్తు ఉంది డ్రగ్స్ అలవాటు దూరంగా ఉండాలి ఆయన కోరినారు . ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ వైస్ చైర్మన్ అయిలూరి సత్యనారాయణ రెడ్డి పోలిస్ స్టేషన్ సిబ్బంది కోట దర్మ పంచాయతీ కార్యదర్శి రమేష్ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్ని విజయవంతం చేయటం జరిగింది.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి ఎస్ఐ డి. హరిత




**కల్లూరు, జూన్ 23: ప్రజాజ్యోతి** అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని కల్లూరులో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్లూరు పోలీస్ శాఖ ఎస్ఐ డి. హరిత ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబం, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని సూచించారు. మాదకద్రవ్యాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాల గురించి పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈగిల్ ఫోర్స్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సెంటు స్థలం ఆక్రమించిన స్వాధీనం చేసుకోవచ్చు

- రోడ్డు పై గేదెలు కట్టేస్తున్నారు.. ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదు.
- జిల్లా కలెక్టర్, డీపీవో లకు ఫిర్యాదు... ధీరావత్ పుష్పావతి





**నేలకొండపల్లి, జూన్ 23 ప్రజా జ్యోతి:** తాము మా పరిధి దాటి సెంటు స్థలం ఆక్రమించిన అధికారులు క్షేత్ర స్థాయి విచారణ చేసి స్వాధీనం చేసుకోవచ్చునని ధీరావత్ పుష్పావతి పేర్కొన్నారు. మండలం లోని మంగాపురంతండాలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అమె మాట్లాడారు.. తమ పొలం లో ప్రహారీ నిర్మాణం చేస్తున్నామని.. కానీ కొందరు గ్రామంలో రహదారి ఆక్రమణ చేశారని అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తాము ఇంచు స్థలం కూడ ఆక్రమణ చేయలేదన్నారు. గ్రామానికి చెందిన కొంత మంది రహదారి పై 10 గేదెలను కట్టేస్తున్నారని.. దాని వలన తాము. ఇబ్బంది పడుతున్నామని ప్రశ్నించినందుకు తమ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వాపోయారు. గేదెల విషయం పై మండల, గ్రామ స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.3 లక్షల తో సీసీ రోడ్డు వేశారని..ఆ రోడ్డు కొంత మంది గేదెలు కట్టేస్తున్నారని అన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో. విచారణ చేసి..రహదారి నిర్మాణం చేస్తామంటే తాను రహదారి కి స్థలం ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నానన్నారు. తాము ఎవరికి నష్టం చేసే వాళ్లం కదన్నారు. రహదారి పై గేదెలను కట్టేసే వారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, డీపీవో లకు ఫిర్యాదు చేశారు.

## సర్పంచ్ల సంఘం మండలాధ్యక్షుడు గా రామారావు



**నేలకొండపల్లి, జూన్ 23 ప్రజా జ్యోతి** :సర్పంచ్ల సంఘం మండలాధ్యక్షుడు గా రాజారాంపేట సర్పంచ్ రాయపూడి రామారావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం లో మంగళవారం సర్పంచ్ ల సమావేశం ను నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం ఎన్నిక జరిగింది. అధ్యక్షుడు గా రాయపూడి రామారావు (రాజారాంపేట), ఉపాధ్యక్షులు గా గరిడేపల్లి సుజాత (సుర్దేపల్లి), ఆశోకరాణి (మంగాపురంతండా), ప్రధాన కార్యదర్శి గా పవన్ (రామచంద్రాపురం), కార్యదర్శులు గా రావెళ్ల జ్యోతి (గువ్వలగూడెం), బోయిన వేణు (రాయగూడెం), కుక్కల `నరేష్ (పైనంపల్లి), కోశాధికారి గా తేజవాత్ శివాజీ (ఆజయ్ తండా), కార్యవర్గ సభ్యులు గా విశాల, పొట్ట లక్ష్మి, బొడ్డు రాంబాబు, గుండపనేని లక్ష్మణావు లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మూతపడిన ప్రభుత్వ పాఠశాల పున ప్రారంభం



**కారేపల్లి, జూన్ 23, ప్రజా జ్యోతి:** సుమారు గత నాలుగు సంవత్సరాలుగా మూతబడిన ప్రభుత్వ పాఠశాల తిరిగి పునః ప్రారంభం కావడానికి సిద్ధ మైంది.పాఠశాలకు విద్యార్థులు రాకపోవడంతో 2022వ సంవత్సరంలో ఆ పాఠశాల మూతబడింది. రాష్ట్ర ప్రభుత్వం మూతబడిన పాఠశాలలను మళ్లీ తెరిపించాలని ఆదేశాలు జారీ చేయగా తమ గ్రామంలో తిరిగి పాఠశాల ప్రారంభం కాబోతుండడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. సింగరేణి మండలం గంగారం తండాలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కొరతతో 2022 సంవత్సరంలో మూతబడింది.అప్పటి ఉపాధ్యాయులు పాఠశాలను మళ్లీ తిరిగి ప్రారంభించాలని ప్రయత్నించినప్పటికీ తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపేందుకు ముందుకు రాకపోవడంతో ప్రారంభానికి నోచుకోలేదు.తాజాగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గంగారాం తండా సర్పంచ్ గా ఎన్నికైన నూనావత్ కిరణ్ తల్లిదండ్రులను చైతన్య పరిచి విద్యార్థులను రప్పించేందుకు ప్రయత్నం చేశాడు.దీంతో గంగారం తండా గ్రామంలో గురువారం నుండి పాఠశాలను తెరిపించేందుకు మండల విద్యాశాఖ అధికారి జయరాజ్ ముహూర్తం ఖరారు చేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ జయరాజు మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలు, అల్పాహారము,మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలు కల్పిస్తుందని,అంతేకాకుండా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన చేసున్నామని పేర్కొన్నారు.విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తానని స్థానిక సర్పంచ్ కిరణ్ హామీ ఇచ్చారు.పాఠశాల ప్రారంభానికి కావాల్సిన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## మధిర నియోజకవర్గంలో సీఎం రేవంత్ రైతు సభ జయప్రదం చేయండి

- కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** చింతకాని మండలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ సన్నాహక సమావేశం నిర్వహించనైనది.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేయుచున్న రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని దిశా నిర్దేశం చేశారు,అదే విధంగా మధిర నియోజకవర్గం చింతకాని మండలం నుండి 9000 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నారని, మన ఖమ్మం జిల్లా నుండి నిధులు విడుదల చేయటం మన జిల్లా రైతాంగానికి గర్వకారణం అని రైతు శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజాప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, ఖమ్మం జిల్లా రైతు సోదరులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమమును జయప్రదం చేయగలరని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కోరారు.అదే విధంగా జన సమీకరణకు నియోజకవర్గాల వారీగా,మండలాల వారీగా ఇంచార్జీలను నియమిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు శాసనమండలి మాజీ సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ,శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, అనుబంధ సంఘ అధ్యక్షులు సయ్యద్ గౌస్,మొక్కా శేఖర్ గౌడ్,పుచ్చకాయల వీరభద్రం జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, బ్లాక్,మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తడిక మళ్లా దేవరాజ్‌కు ఘన సన్మానం



**మధిర ప్రజా జ్యోతి** ఇటీవల మధిర ఆర్టీసీ డిపో మేనేజర్ గా బాధ్యతలను చేపట్టిన తడకమళ్ళ దేవరాజును మధిర ఫ్రెండ్స్ సెటిల్ సభ్యులు బెజవాడ రవి, రిటైర్డ్ ఎంఈఓ వై ప్రభాకర్, పిడి చిన్ని, సునీల్, భావన శీను, నరసింహారావు, సాంబయ్య, రామకృష్ణ ఆధ్వర్యంలో మంగళ వారం బస్ డిపో నందు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఉద్యోగరీత్యా మధిరలో పనిచేసిన సందర్భంలో సెటిల్ గేమ్ ను బాగా ఆడేవారని ఈ ప్రాంతంలో ఉన్న యువతను ప్రోత్సహించారని అలానే క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చి క్రీడలను ప్రోత్సహించే విధంగా డిపో మేనేజర్ సహకరించాలని వారు కోరారు.

## న్యూ స్టార్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**వేంసూరు జూన్ 23 ప్రజాజ్యోతి** సత్తుపల్లి న్యూ స్టార్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డా. సురేష్ రామాల ఆధ్వర్యంలో వేంసూరు మండలం కందుకూరు గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గ్రామ పంచాయతీ సర్పంచ్ మందపాటి వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రముఖ ముక్కు, చెవి, గొంతు వైద్య నిపుణులు డా. ముదిశెట్టి ఉమేష్ జనరల్ మెడిసిన్ విభాగానికి చెందిన ప్రముఖ వైద్యురాలు డా. లహరి భీమిరెడ్డి గ్రామ ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో న్యూ స్టార్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సిబ్బందితో పాటు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు డా. సురేష్ రామాల మాట్లాడుతూ, సత్తుపల్లిలో మొట్టమొదటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిగా న్యూ స్టార్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేశామని, చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అన్ని విభాగాల్లో నైపుణ్యం కలిగిన వైద్యులతో 24 గంటల పాటు వైద్య సేవలను అందుబాటులో ఉంచామని తెలిపారు.అలాగే తక్కువ ఖర్చుతో నా ణ్యమైన వైద్య సేవలను అందించడమే తమ లక్ష్యమని పేర్కొంటూ, సత్తుపల్లి మరి యు పరిసర ప్రాంత ప్రజలందరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## తిరుమలాపురం లో నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు



**నేలకొండపల్లి, జూన్ 23 ప్రజా జ్యోతి:**మండలం లోని తిరుమలాపురం పంచాయతీ లో నూతన ట్రాన్స్ ఫార్మర్ ను మంగళవారం ఏర్పాటు చేశారు. పంచాయతీ సర్పంచ్ కమదన ప్రవీణ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...గ్రామంలో లో వోల్టేజీ సమస్య తీరనున్నదన్నారు. ప్రజలు విద్యుత్ ను పొదుపుగా వాడుకోవాలని సూచించారు. పంచాయతీలో అన్ని వార్డులలో విద్యుత్ సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం కోరకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీరబాబు, వార్డు సభ్యులు లక్ష్మితిరపతమ్మ, విజయబాయి, రమాదేవి, కిషన్, శాంత, రవి, సునీత, విద్యుత్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా కోసం బుకింగ్ తప్పని సరి సోసైటీ చైర్మన్ తీగ రమణయ్య



**నేలకొండపల్లి, జూన్ 23 ప్రజా జ్యోతి:** యూరియా కోసం ప్రతీ రైతు యాఫ్ లో బుకింగ్ చేయటం తప్పని సరి అని నేలకొండపల్లి సోసైటీ చైర్మన్ తీగ రమణయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రాధమిక వ్యవసాయ సహాకార పరపతి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం యూరియా పంపిణీ ని చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...రైతులు బుకింగ్ అనంతరం రూ.266 లకే పొందగలరని తెలిపారు. ఎమ్మార్పీ కి మించి ఒక్క రూపాయి కూడ ఇవ్వదని సూచించారు. రైతులు ప్రవేట్ లో అధిక ధరలు వెచ్చించి కొనుగోలు చేయవద్దని సూచించారు. ప్రభుత్వం అందించే యూరియా ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు సరిపడా యూరియా ను అందించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోసైటీ ఉపాద్యాకుడు కనకబండి కృష్ణం రాజు .సోసైటీ సీఈవో ఖమ్మం వెంకటేశ్వర్లు, కనపర్తి నాగేందర్, సోసైటీ డైరెక్టర్లు, రైతులు, సోసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు ఆశీర్వాద బహిరంగ సభ సన్నాహక సమావేశం



**చింతకాని జూన్ 23 ప్రజాజ్యోతి:** చెన్నకేశవ మండల సమాఖ్య కార్యాలయంలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద మహాసభ సన్నాహక కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివోఏలు, గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్లతో సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మత్కేపల్లి వ్యవసాయ మర్కెట్ కమిటి చైర్మన్ అంబటి వెంకటేశ్వరావు పాల్గున్నారు ఈ సమావేశంలో ఎఎంసి చైర్మన్ అంబటి వెంకటేశ్వరావు మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం మహిళల ఆర్థిక సాధికారతకు పెద్దపీట వేస్తోందని తెలిపారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద మహిళలతో నిర్వహించే సోలార్ ప్లాంట్‌లకు ప్రోత్సాహం అందించడం, పెట్రోల్ బంకులు, వ్యాపార రంగాల్లో మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు సహకారం అందించడం జరుగుతోందన్నారు. మహిళలకు రుణ సదుపాయాలు, బీమా సౌకర్యాలు కల్పిస్తూ వారి కుటుంబాల్లో ఆర్థిక వెలుగులు నింపే కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు కన్నెబోయిన గోపి మాట్లాడుతూ, మహిళలకు ప్రభుత్వం ప్రతి కార్యక్రమంలో అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని. రాబోయే రోజుల్లో కూడా మహిళల అభ్యున్నతికి మరిన్ని కార్యక్రమాలు ప్రబుత్వం చేపడుతుందని ప్రబుత్వ పథకాలు మహిళలు సద్వినియోగం చేసుకొవాలని కొరారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ సభ్యులు కొప్పుల గోవిందరావు మాట్లాడుతూ, ప్రభుత్వం మహిళా సంఘాల కోసం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేయాలని, గడపగడపకు వెళ్లి మహిళలను మహాసభకు ఆహ్వానించాలని కోరారు.ఈ కార్యక్రమాలపై మరింత అవగాహన కల్పించేందుకు, రాబోయే రైతు ఆశీర్వాద మహాసభకు మండలంలోని పొదుపు సంఘాల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరూ ఈ రోజు నుంచే సన్నాహక కార్యక్రమాలు ప్రారంభించి సభను విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాగులవంచ మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం గారు, మధిర నియోజకవర్గ ఇందిరా మహిళా డైరీ ఏపీఎం లక్ష్మణ్ రావు గారు, చింతకాని మండల ఏపీఎం నాగపుల్లారావు గారు, సీసీలు పాల్గొన్నారు.

## ఆదరణ సేవ సంస్థ లొ పెళ్లి రోజు సందరంగా భోజన వితరణ



**మధిర ప్రజా జ్యోతి.** పట్టణ పరిధిలోని సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో గల ఆదరణ సేవా ఫౌండేషన్ లొ ఖమ్మం జిల్లా మధిరలో హర్ష కేతన్ స్వచ్ఛంద సేవ ఫౌండేషన్ తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులు కూరపాటి సురేష్ చమర్ ఆధ్వర్యంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అనిల్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా ఈరోజు వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి కేక్ కటింగ్ పండ్లు స్వీట్లు మరియు భోజనం వితరణగా అందజేసారు . ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజన వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన హర్షకేతన్ ఫౌండేషన్ కి ప్రత్యేక ధన్యవాదాలు కవిత అనిల్ దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని ఆమె కోరుకున్నారు

# ఇరిగేషన్ ఉద్యోగస్తుల సమస్యలు పరిష్కారానికి కృషి చేద్దాం

- ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బజ్జూరి రమణారెడ్డి
- బోనకల్ లో ఇరిగేషన్ మండల సర్వసభ్య సమావేశం



**బోనకల్, జూన్ 23(ప్రజా జ్యోతి):** జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న మండల సర్వేసభ్య సమావేశ కార్యక్రమంలో భాగంగా బోనకల్ మండల ఇరిగేషన్ సబ్ డివిజన్లో ఇరిగేషన్ బోన కల్ మండల సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో బోనకల్ సబ్ డివిజన్ పరిధిలోగల ఇరిగేషన్ ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. జిల్లా నాయకులకు వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తెలియజేశారు. సిబ్బందికి రావలసిన పెండింగ్ బిల్స్ , మెడికల్ బిల్లులు, రవాణా భత్యపు బిల్లులు, ఫీల్డ్ సిబ్బంది అయినా లస్కర్లకు ఇవ్వవలసిన సైకిల్ అలవెన్సును రద్దు చేయడం దాని స్థానంలో బైక్ అలవెన్స్ ఇస్తానని ఇవ్వకపోవడం, ఔట్సోర్సింగ్ సిబ్బందికి గత ఆరు నెలల నుండి శాలరీలు రాకపోవడతో వారు ఉద్యోగ నిర్వహణ, కుటుంబ పోషణ చాలా ఇబ్బందికరంగా ఉందని జిల్లా నాయకత్వం దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలు సావధానంగా విన్న జిల్లా నాయకత్వం అవుట్సోర్సింగ్ ఉద్యోగ స్తుల శాలరీలు వచ్చే నెలలో పడే అవకాశం ఉన్నందున వేచి చూద్దామని లేనియెడల రాష్ట్ర ఫైనాన్స్ సెక్రటరీ పై ఒత్తిడి తెచ్చే విధంగా మనకు అండగా ఉన్నటువంటి జిల్లా టీఎన్జీవో నాయకత్వ దృష్టికి, రాష్ట్ర టి జేఈజెఏసి రాష్ట్ర నాయకత్వ దృష్టికి తీసుకు వెళ్దామని అదేవిధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా ముగ్గురు మంత్రులలో మన జిల్లా వారు అయినందున వారిని కూడా కలిసి మన సమస్యలకు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేద్దామని ఈ సమావేశంలో తెలియచేశారు. సిబ్బంది అందరూ కూడా హర్షద్వానాల మధ్య అంగీకరించి ఇక ముందు జరగబోయే ప్రతి కార్యక్రమంలో కూడా మేము మీ వెంటే ఉంటామని అందరం సంఘటితంగా పోరాడుదాం అని తెలియజేశారు. ఈ సబ్ డివిజన్లో పనిచేస్తున్న సిబ్బంది వారి ఉద్యోగ నిర్వహణలో వారి పై అధికారులు అయినా డిఈఈ తమ్మవరపు వెంకటేశ్వర్లు, ఏఈఈ లు అయిన సామ్రాజ్, కొండలరావు, శ్రావణి, ఉద్యోగ నిర్వహణలో ఎంతో ప్రోత్సహిస్తూ మాకు అన్ని రకాల అండదండలు అందజేస్తున్నారని, అధికారులము, చిన్న స్థాయి సిబ్బంది అనే భేద భావం లేకుండా అందరం ఒక కుటుంబం వలె ఈ సబ్ డివిజన్లో కలిసి మెలిసి పనిచేస్తున్నామని అన్నారు. ఈ సిబ్బంది అందరూ కూడా అధికారులను కొనియాడారు. ఈ మాటలకు జిల్లా నాయకులు విస్తు పోయారు. అధికారులకు కూడా యూనియన్ జిల్లా నాయకత్వం సైతం అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ప్రాజెక్టు ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బజ్జూరి రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమ పొంగు శ్రీనివాస్ ,కోశాధికారి ఈశ్వర్ ,అసోసియేట్ ప్రెసిడెంట్ సురేష్, జిల్లా ఆఫీస్ ఇన్చార్జి సూరిబాబు, మండల నాయకులు కృష్ణ, మదర్, నవీన్ కుమార్, తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరులో ఘనంగా ఇందిరమ్మ గృహ ప్రవేశాలు



**కల్లూరు, జూన్ 23 : ప్రజా జ్యోతి** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో మూడో వార్డు కౌన్సిలర్ దాసరి సుధారాణి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. లబ్ధిదారుల కొత్త ఇళ్లలో గృహప్రవేశాలు నిర్వహించి ఆనందోత్సాహాల మధ్య కార్యక్రమాన్ని ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, కల్లూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు అర్జున్ రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, పాల్గొని ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు సొంత ఇంటి కలలు సహకారం చేయడంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్యం పురం సర్పంచ్ రవీంద్ర నాయక్, కౌన్సిలర్ గుండ్ల పుల్లారావు, ఉబ్బన ప్రభాకర్, రాజబోయిన శ్రీను పొన్నూరు వెంకటేశ్వర్లు, తోట సుబ్బారావు, రేపాకుల రామకృష్ణ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్ధులకు విద్యా సామగ్రి పంపిణీ



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని ఎంపీపీఎస్ వెంకటాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆశాజ్యోతి సేవా సంస్థ, సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సేవా సంస్థ ప్రతినిధులు కోనా మోహనరావు, కుడుముల వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలు, ఒక జత దుస్తులను గ్రామ సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెల్లంకి నాగరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నిరంతరం సేవలందిస్తున్న ఆశాజ్యోతి సేవా సంస్థ, సత్యసాయి ట్రస్ట్ ప్రతినిధులను అభినందించారు. గ్రామ సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి సేవా కార్యక్రమాలను కొనియాడుతూ సంస్థ ప్రతినిధులకు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాసరెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రి వెంకటేశ్వరరావు, మండల కెమిస్ట్రీ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు కర్నాటి సుధాకర్ రెడ్డి, వేముల వెంకటేశ్వరరావు, పారిశుధ్య కార్మికురాలు గౌర్రాజు లక్ష్మి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## నకిలీ విత్తనాలు పట్ల రైతుల అప్రమత్తంగా ఉండాలి

- మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు



**ఎర్రుపాలెం, ప్రజాజ్యోతి** మండల పరిధిలోనీ ఎర్రుపాలెం, మీనవోలు, జమలాపురం, ఇనగాలి, బుచ్చిరెడ్డిపాళెం రైతువేదికలో భారీ స్థాయిలో మంగళ వారం విత్తన మేళా నిర్వహించబడింది. రైతులకు నాణ్యమైన విత్తనాలు, కొత్త రకాలు, మరియు ప్రభుత్వం బోనస్ కోసం ఎంపిక చేసిన ఏడు సన్న రకాలపై మరియు ఎల్నినో ప్రభావం వల్ల పంట మార్పిడి (అపరాల సాగు) వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు . మీన వోలు రైతువేదికలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బండారు నరసింహారావు ముఖ్య అతిథిగా పాల్గొని విత్తన మేళాను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ మరియు రబీ సీజన్ కోసం ధృవీకరించిన ఏడు సన్న రకాల విత్తనాల వినియోగించుకొని బోనస్ పొందాలని సూచించారు. నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి అని అన్నారు. ఏవో బోయినపల్లి సాయి శివ మాట్లాడుతూ ఎల్నినో ప్రభావం వల్ల వర్షాలు సరిగ్గా కురిసే అవకాశం లేనందున రైతులు పత్తి, వరి బదులుగా అపారల సాగు వైపు మొగ్గుచూపాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో , కిసాన్ సెల్ అధ్యక్షులు నాగిరెడ్డి సర్పంచులు నంద్రు అశ్విని తుల్లూరి నిర్మల కుమారి వేమిరెడ్డి పరమేశ్వరి , లాలయ్య ఆత్మ కమిటీ డైరెక్టర్ షేక్ ఇస్మాయిల్ , ఉప సర్పంచ్ ముక్కర సందీప్ రెడ్డి మీనవోలు పాక్స్ చైర్మన్ మధుసూదన్ ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశలో పాల్గొన్న సర్పంచ్ దంపతులు

- హాజరైన మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి



**చింతకాని జూన్ 23ప్రజాజ్యోతి :** మండలంలోని నాగులవంచ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు శిలివేరు వెంకన్న మంగమ్మ మరియు కందిమళ్ల ఉమా నాగేశ్వర రావు నూతన గృహప్రవేశ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి అంబటి వెంకటేశ్వరరావు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గృహప్రవేశం చేసిన కుటుంబ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేసినారు అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాలకు గృహ కలను సాకారం చేస్తోందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లంపల్లి సతీష్ నూతన గృహ లబ్ధిదారులైన శిలువేరు వెంకన్న మంగమ్మలకు నూతన పట్టు వస్త్రాలు బహుకరించినారు ఈ కార్యక్రమములో నాగుల వంచ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ సర్పంచ్ కంభం వీర భద్రం చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలస్యం బసవయ్య శ్రీ గజగిరి లక్ష్మీనరసింహస్వామి మరియు శ్రీ కోదండరామస్వామి దేవాలయ చైర్మన్ ముత్తినేని వెంకటేశ్వర రావు,విశ్రాంత హెడ్మాస్టర్ అంబటి శాంతయ్య మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ నారగాని శ్రీనివాసరావు, మంకెన్ని వెంకటేశ్వర్లు సిలివేరు వీర బాబు గ్రామ పెద్దలు జొన్నలగడ్డ సుధాకర్ శిలివేరు సైదులు కంభం శేషయ్య యూత్ నాయకులు సిలివేరు మధు కందిమళ్ల సతీష్ సిలివేరు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో విత్తన మేళ ప్రారంభం



**కల్లూరు, జూన్ 23 : ప్రజా జ్యోతి** తెలంగాణ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23 నుండి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న విత్తనమేళాలో భాగంగా కల్లూరు మండల రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం విత్తన మేళ ప్రారంభమైంది. నకిలీ విత్తనాల భారీన పడకుండా రైతులకు అవగాహన కల్పించేందుకు ఈ మేళా ఏర్పాటు చేశారు. నకిలీ విత్తనాల వల్ల కలిగే నష్టాలు వాటిని గుర్తించే విధానాన్ని మండల వ్యవసాయ అధికారి రూప వివరించారు వరి సాగుకు అనువైన సన్న వడ్ల రకాలు నానో యూరియా, నానో డి ఏ పి వాడకంతో కలిగే ప్రయోజనాలపై రైతులకు శిక్షణ ఇచ్చారు. మేళాలో సన్న వడ్ల విత్తనాలు పప్పు దినుసులు నూనె గింజలు కూరగాయల విత్తనాలు నానో యూరియా నానో డి ఏ పి రైతులకు సబ్సిడీపై అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తనాలు వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు మండల పార్టీ అధ్యక్షుడు పోట్రు అర్జున్ రావు, టౌన్ అధ్యక్షులు ఉస్మాన్ మున్సిపల్ కౌన్సిలర్లు చంద్రుపట్ల కల్లూరు ఏఈవో లు ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

# విద్యుద్ఘాతంతో పాడిగేదె మృతి



**కారేపల్లి, జూన్ 23, ప్రజా జ్యోతి:** విద్యుద్ఘాతంతో పాడి గేదె సింగరేణి మండలం గేటుకారేపల్లి సమీపంలో సోమవారం మృతి చెందినది. దుబ్బతండా గ్రామపంచాయతీ మేకలతండా గ్రామానికి చెందిన గుగులోత్ రవీందర్ కు చెందిన పాడి గేదె సోమవారం మేతకు గేటుకారేపల్లి హైస్కూల్ సమీపంలోని పోలాల వద్దకు వచ్చింది. ఆ ప్రాంతంలో బావులకు విద్యుత్ సరఫరా చేసే కరెంటు తీగలు క్రిందకు వేలాడుతున్నాయి. అక్కడికి మేతకు వచ్చిన గేదెకు తీగలు తగలి విద్యుద్ఘాతానికి గురై అక్కడి కక్కడే మృతి చెందింది. ఈ విషయమై విద్యుత్ అధికారులకు పిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు. తమకు జీవనాధారమైన పాడి గేదె మృతి చెందిందని తమను ఆదుకోవాలని బాధితుడు అధికారులను వేడుకుంటున్నాడు.

# అక్రమ ఇసుక రవాణా చేపడితే కఠిన చర్యలు

- బోనకల్ ఎస్సై మాచినేని రవి
- అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్న బోనకల్ ఎస్సై



**బోనకల్, జూన్ 23(ప్రజా జ్యోతి):** ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బోనకల్ ఎస్సై మాచినేని రవి అన్నారు. మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామ శివారులలో ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని సమాచారంతో సోమవారం బోనకల్ ఎస్సై మాచినేని రవి ఆధ్వర్యంలో దాడి చేయగా చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన తుపాకుల నరేష్ అనే వ్యక్తి తన యొక్క ట్రాక్టర్ పై ఇసుక అక్రమ రవాణా చేయుచుండగా అతనిని పట్టుకొని ట్రాక్టర్ను పోలీస్ స్టేషన్కు తరలించారు. అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకొని వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందనీ బోనకల్ ఎస్సై మాచినేని రవి హెచ్చరించారు. అంతేకాకుండా ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేసినట్లయితే అటువంటి వారి సమాచారాల్ని బోనకల్ పోలీస్ లకు తెలియజేయాలని ఎస్ఐ అన్నారు.

# ప్రైవేట్ స్కూల్ నుంచి ప్రభుత్వ బడికి

- ఆదర్శంగా నిలిచిన విశ్వనాథపల్లి సర్పంచ్ రాజు



**కారేపల్లి, జూన్ 23, ప్రజా జ్యోతి:** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే సంకల్పంతో ప్రైవేటు స్కూల్లో చదువుతున్న తన కూతురును ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఆదర్శంగా నిలిచారు. సింగరేణి మండలంలోని విశ్వనాథపల్లి సర్పంచ్ ఇస్లావత్ రాజు తన కూతురు ఇస్లావత్ రవళి ఓ ప్రైవేటు స్కూల్లో చదువుతోంది. విశ్వనాథపల్లి జిల్లాపరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయ బృందం ఇటీవల నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో గ్రామంలో ప్రదర్శన నిర్వహించి ప్రతీ ఇంటికి వెళ్లారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమానికి ఆకర్షితుడైన సర్పంచ్ ప్రభుత్వ పాఠశాల పై ప్రజలకు నమ్మకం కల్పించాలని తన కూతురును ప్రభుత్వ బడిలో చేర్చేందుకు నిర్ణయించుకున్నాడు.విశ్వనాథపల్లి జిల్లాపరిషత్ హైస్కూల్ లో మంగళవారం చేర్పించారు. స్కూల్లో చేరిన రవళికి పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలను హెడ్మాస్టర్ పద్మ అందజేసి ఆదర్శంగా నిలిచిన సర్పంచ్ రాజును అభినందించారు.

# చింతకాని వ్యవసాయ విస్తరణ అధికారి ఆధ్వర్యంలో జగన్నాధపురం రైతు వేదికలో విత్తనం మేళ

**చింతకాని జూన్ 23ప్రజాజ్యోతి :** మండల పరిధిలో జగన్నాధపురం గ్రామంలోని రైతు వేదికలో మంగళవారం ఉదయం 10 గంటలకు రైతు వేదికలో విత్తనం మేళ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా చింతకాని ఏఓ మానస,ఏఈఓ కార్తీక్, తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, డిస్ట్రిబ్యూటర్ అంబాల వీరభద్రం హాజరయ్యారు.ఈ సందర్భంగా తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 2601 రైతు వేదికలలో ఈనెల 23వ తేదీ నుండి 30 తేదీ వరకు విత్తన మేళాలు నిర్వహించనుంది.రైతులు తమ అవసరాలకు అనుగుణంగా వివిధ పంటల ధ్రువీకరించిన విత్తనాలను సరసమైన ధరలకు కొనుగోలు చేసుకునేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. రైతులకు నాణ్యమైన విత్తనాలే అందేలా వ్యవసాయ శాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది.విత్తన మేళాల్లో పెసర, మినుము, కంది వంటి పప్పుధాన్య పంటల విత్తనాలతో పాటు నువ్వులు, వేరుశెనగ వంటి నూనె గింజల పంటల విత్తనాలు,వివిధ రకాల చిరుధాన్యాలు,కూరగాయల విత్తనాలు అందుబాటులో ఉంటాయి.అలాగే సమగ్ర పోషక యాజమాన్యంలో కీలక పాత్ర పోషిస్తున్న నానో యూరియా, నానో డీఏపీ వంటి ఆధునిక ఎరువులను కూడా రైతుల కొనుగోలుకు అందుబాటులో ఉంచుతున్నారు. "నాణ్యమైన విత్తనం – అధిక దిగుబడికి పునాది" అనే లక్ష్యంతో రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలను ప్రభుత్వం అందుబాటులో ఉంచిందని వ్యవసాయ శాఖ వెల్లడించింది.రైతుల అభిరుచులు, మార్కెట్ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని బీపీటీ–5204, ఆర్ ఎన్ ఆర్–15048(తెలంగాణ సోనా),జైశ్రీరామ్,కేఎన్ ఎం–1638, కేఎన్ ఎం –7715,డబ్ల్యూజీఎల్–44, హెచ్ ఎంటీ సోనా వంటి సన్న రకాల




విత్తనాలను కూడా అందుబాటులో ఉంచుతున్నారు.విత్తన మేళాల సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యానవన శాఖ,శాస్త్రవేత్తలు రైతులకు విత్తనాల ఎంపిక,విత్తన శుద్ధి, సమగ్ర పంట యాజమాన్యం, ఎరువుల వినియోగం,నీటి యాజమాన్యం, చీడపీడల నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించనున్నారు.అంతేకాకుండా ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలు, వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన పంటల ఎంపికపై కూడా రైతులకు మార్గదర్శకాలు అందించనున్నారు.విత్తన మేళాలను రైతులు సద్వినియోగం చేసుకొని నాణ్యమైన ధ్రువీకరించిన విత్తనాలను కొనుగోలు చేసి శాస్త్రీయ సాగు పద్ధతులను అనుసరించడం ద్వారా అధిక దిగుబడులు సాధించాలని తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు కోరారు. తదినంతారం నానో ఏరియా,ఏడు రకాల సన్న వడ్లు గురించి,పెసలు, జిలుగులు, కూరగాయ విత్తనాలు రైతులకు తెలంగాణ ప్రభుత్వం సబ్సిడీ ధరలకు విక్రయించటం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి రైతులు, పలువురు వివిధ శాఖల నుండి ప్రజా ప్రతినిధులు,రైతు వేదిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు వైరాలో జరుగు సన్నాక సమావేశాన్నీ విజయవంతం చేయండి

- తోటకూరి రాంబాబు



**కారేపల్లి, జూన్ 23, ప్రజా జ్యోతి:** నేడు బుధవారం వైరా లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో సన్నాక సమావేశం ఏర్పాటు చేయనైనదనీ సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూరి రాంబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హాజరవుతున్నారు. ఈ సమావేశానికి సింగరేణి మండల పరిధిలోని సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డ్ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల పరిధిలోని జిల్లా, మండల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, బి ఎల్ ఏ లు పార్టీ అనుబంధం సంఘాల బాధ్యులు అందరు వైరా ఉదయం 10 గంటలకు హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు.

## గంజాయి పై బోనకల్ పోలీసులు ఉక్కు పాదం

- **బోనకల్ ఎస్ఐ మాచినేని రవి**



**బోనకల్, జూన్ 23 (ప్రజా జ్యోతి):** గంజాయి పై బోనకల్ పోలీసులు ఉక్కు పాదం మోపారు. జిల్లా ఈగిల్ ఫోర్స్ బృందం, బోనకల్ ఎస్సై మాచినేని రవి ఆధ్వర్యంలో మండల పరిధిలోని కలకోట గ్రామ సమీపంలో నిర్వహించిన తనిఖీలో యనగాల కార్తీక్, తోటపల్లి రాహుల్, తోటపల్లి చరణ్ శేఖర్ (రాగూర్) గంజాయి సేవిస్తున్నట్లు గుర్తించారు. వీరిలో యనగాల కార్తీక్, తోటపల్లి రాహుల్‌ల మూత్ర నమూనాలను డ్రగ్ డిటెక్షన్ కిట్లతో పరీక్షించగా పీహెచ్సీ పాజిటివ్‌గా తేలింది. దీంతో ముగ్గురు నిందితులపై ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు బోనకల్ ఎస్ఐ మాచినేని రవి తెలిపారు. ఎవరైనా మీ ప్రాంతంలో గంజాయి సేవించడం వంటి కార్యక్రమాలపై ఎటువంటి సమాచారం అయినా పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలని ఎస్సై కోరారు. ఇటువంటి వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడుననీ అన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి



**వైరా జూన్ 23 ప్రజాజ్యోతి** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, జిల్లా డాక్టర్స్ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా మురళీకృష్ణ అన్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో మేమున్నాము స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ క్యాంప్ షటిల్ పోటీల విజేతలకు వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ డాక్టర్ సెల్ అధ్యక్షులు కాప మురళి కృష్ణ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని తెలిపారు స్నేహభావాన్ని పెంపొందించి పౌరుల్లో స్నేహభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు యువతీ యువకులు ప్రతిరోజు రెండు గంటలు వ్యాయామం చేయాలని సూచించారు ఈ సమ్మర్ క్యాంప్ షటిల్ పోటీలు అండర్ 13, మొదటి ద్వితీయ బహుమతులు కాంపెల్లి.ఆదర్శ్, మనిగారీ వి.సుసియా, అండర్ 15 మొదటి ద్వితీయ బహుమతులు మాతంగి. అశ్వంత్, బొంత. భరత్ కుమార్, అండర్ 19 మొదటి ద్వితీయ బహుమతులు తోట.కాజా.సాయి ధనుష్‌లు విజేతలుగా నిలిచారు ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు విద్యార్థులకు క్రీడలు శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని నేడు పోటీ ప్రపంచంలో కేవలం విద్య పైనే అందరూ తల్లిదండ్రులు దృష్టిపెడుతున్నారని , విద్యతోపాటు క్రీడలపై కూడా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని వారు పేర్కొన్నారు ఈ బహుమతుల ప్రధానోచో కార్యక్రమంలో వైరా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, మేమున్నాము సంస్థ సభ్యులు బోనాల వెంకటేశ్వర్లు, కొమ్మిగిరి నాగరాజు, సింగు. బద్రి, సాయి కమల్, మన్నె కిరణ్, రంగా కమల్, కురమాల సత్యనారాయణ, డోకుపర్తి మోహనకృష్ణ, ఉమ్మడి ఖమ్మం జిల్లా షటిల్ గ్రేట్ వన్ ఎంపైర్ మల్లికార్జున రావు, ఇండోర్ స్టేడియం బ్యాడ్మింటన్ కోచ్ షేక్ అమ్జాద్ పాషా పాల్గొన్నారు

## చిరు వ్యాపారుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాము

**వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్**



**వైరా జూన్ 23 ప్రజా జ్యోతి** వైరా పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో రావుల మురళి, రజిని ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన టిస్టాల్ ను వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ మంగళవారం ప్రారంభించారు. అనంతరం సంతోష్ మాట్లాడుతూ చిరు వ్యాపారుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చేయూతనిస్తుందన్నారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తామన్నారు. నాణ్యత కలిగిన పదార్థాలను వినియోగించి రుచికరమైన టీ ని అందించి ప్రజల ఆదర అభిమానాలతో వ్యాపార అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. యాజమాన్యానికి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలూరు సైదులు, గుత్తికొండ ఎర్ర బాబు, మేకల రవి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు విత్తనాలపై అవగాహన సదస్సు



**కారేపల్లి, జూన్ 23, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం లోని రైతువేదికల్లో మంగళవారం మేలు రకమైన విత్తనాలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయనైనది. ఈ అవగాహన సదస్సులో భాగంగా గేటు కారేపల్లి కస్టమర్ రొట్టె మాకు రేవు రైతు వేదికలో అగ్రికల్చర్ ఏఈవో చంద్రకళ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం సబ్సిడీ కల్పిస్తున్నటువంటి సన్న రకాలు వరి విత్తనాలు వేసుకోవాలని సూచించారు. పత్తి,మిర్చి, పప్పు ధాన్యాలు ఎక్కువగా పండించుకోవాలని తెలిపారు. రైతులు పంట క్రాప్ కి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నట్లు సబ్సిడీని వినియోగించుకోవాలని ఆమె రైతులనుకోరారు. రైతులందరూ ప్రభుత్వం కల్పిస్తున్న సబ్సిడీ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమానికి సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రైతులందరూ వర్షాభావం పై ఆధారంగా పండించే పంటలను వేసుకోవాలని సూచించారు. నూతనంగా వచ్చినటువంటి వంగడాలన్నీ కూడా మూడు రోజులపాటు రైతు ప్రదర్శన కొరకు ఉంచడం జరుగుతుంది. కాబట్టి రైతులు సబ్సిడీ లభించే పప్పు ధాన్యాలు ఎక్కువ పండించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ సర్పంచ్ లు మోతే వీరస్వామి, పూసం ఎల్లయ్య, ఉప సర్పంచ్లు ఆవుల సత్యనారాయణ, కందుల శ్రీనివాసరావు, లక్ష్మీ వినాయక అగ్రిమార్ట్ యజమాని అంగోత్ వినోద్, శ్రీ సాయి ఎంటర్ప్రైజెస్ యజమాని గుగ్లోత్ మోహన్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాధపురం రైతు వేదికలో విత్తనం మేళ



**చింతకాని జూన్ 23ప్రజాజ్యోతి** :మండల పరిధిలో జగన్నాధపురం గ్రామంలోని రైతు వేదికలో మంగళవారం ఉదయం 10 గంటలకు రైతు వేదికలో విత్తనం మేళ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా చింతకాని ఏఓ మానస,ఏఈఓ కార్తీక్, తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, డిస్ట్రిబ్యూటర్ అంబాల వీరభద్రం హాజరయ్యారు.ఈ సందర్భంగా తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 2601 రైతు వేదికలలో ఈనెల 23వ తేదీ నుండి 30 తేదీ వరకు విత్తన మేళాలు నిర్వహించనుంది.రైతులు తమ అవసరాలకు అనుగుణంగా వివిధ పంటల ధ్రువీకరించిన విత్తనాలను సరసమైన ధరలకు కొనుగోలు చేసుకునేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. రైతులకు నాణ్యమైన విత్తనాలే అందేలా వ్యవసాయ శాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది.విత్తన మేళాల్లో పెసర, మినుము, కంది వంటి పప్పుధాన్య పంటల విత్తనాలతో పాటు నువ్వులు, వేరుశెనగ వంటి నూనె గింజల పంటల విత్తనాలు,వివిధ రకాల చిరుధాన్యాలు,కూరగాయల విత్తనాలు అందుబాటులో ఉంటాయి.అలాగే సమగ్ర పోషక యాజమాన్యంలో కీలక పాత్ర పోషిస్తున్న నానో యూరియా, నానో డీఏపీ వంటి ఆధునిక ఎరువులను కూడా రైతుల కొనుగోలుకు అందుబాటులో ఉంచుతున్నారు. "నాణ్యమైన విత్తనం – అధిక దిగుబడికి పునాది" అనే లక్ష్యంతో రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలను ప్రభుత్వం అందుబాటులో ఉంచిందని వ్యవసాయ శాఖ వెల్లడించింది. రైతుల అభిరుచులు, మార్కెట్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని బీపీటీ–5204, ఆర్ఎన్ఆర్–15048 (తెలంగాణ సోనా), జైశ్రీరామ్, కేఎన్ఎం–1638, కేఎన్ఎం –7715, డబ్ల్యూజీఎల్–44, హెచ్ఎంటీ సోనా వంటి సన్న రకాల విత్తనాలను కూడా అందుబాటులో ఉంచుతున్నారు.విత్తన మేళాల సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యానవన శాఖ,శాస్త్రవేత్తలు రైతులకు విత్తనాల ఎంపిక,విత్తన శుద్ధి, సమగ్ర పంట యాజమాన్యం, ఎరువుల వినియోగం,నీటి యాజమాన్యం, చీడపీడల నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించనున్నారు.అంతేకాకుండా ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలు, వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన పంటల ఎంపికపై కూడా రైతులకు మార్గదర్శకాలు అందించనున్నారు.విత్తన మేళాలను రైతులు సద్వినియోగం చేసుకొని నాణ్యమైన ధ్రువీకరించిన విత్తనాలను కొనుగోలు చేసి శాస్త్రీయ సాగు పద్ధతులను అనుసరించడం ద్వారా అధిక దిగుబడులు సాధించాలని తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు కోరారు.తదినంతారం నానో ఏరియా,ఏడు రకాల సన్న వడ్లు గురించి,పెసలు, జిలుగులు,కూరగాయ విత్తనాలు రైతులకు తెలంగాణ ప్రభుత్వం సబ్సిడీ ధరలకు విక్రయించటం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి రైతులు, పలువురు వివిధ శాఖల నుండి ప్రజా ప్రతినిధులు,రైతు వేదిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికలలో విత్తన మేళా నిర్వహణ



**పాలేరు ఆర్.సీ, జూన్ 23, ప్రజాజ్యోతి:** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని రైతు వేదికలలో రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచే లక్ష్యంతో విత్తన మేళాను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వం సూచించిన సన్నవడ్లయినటువంటి BPT 5204, HMT Sona , KNM 1638 , KNM 7715 వంటి విత్తనాలను ప్రదర్శించి రైతులకు వాటి ప్రత్యేకతలు, సాగు విధానాల గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా అపరాల పంటలకు సంబంధించిన పెసర, కంది విత్తనాలను కూడా రైతులకు విత్తన మేళాలో అందుబాటులో ఉంచడం జరిగింది. రైతులు తమ భూసార పరిస్థితులకు, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సరైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి మాట్లాడుతూ, ప్రభుత్వం రైతులకు అధిక దిగుబడులు మరియు మెరుగైన నాణ్యత కలిగిన పంటల ఉత్పత్తి కోసం ఉత్తమ రకాల విత్తనాలను అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు. రైతులు ధృవీకరించబడిన విత్తనాలను మాత్రమే వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని ఆమె సూచించారు. అలాగే పెసర, కంది వంటి అపరాల పంటల సాగును ప్రోత్సహించడం ద్వారా భూసారాన్ని మెరుగుపరచడంతో పాటు రైతుల ఆదాయాన్ని పెంచుకోవచ్చని వివరించారు. ఈ విత్తన మేళాకు రైతులు అధిక సంఖ్యలో హాజరై వివిధ రకాల విత్తనాలపై ఆసక్తి కనబరిచి కొనుగోలు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీ ఓ



**కారేపల్లి, జూన్ 23, ప్రజాజ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ నందు మంగళవారం ఎంపీ ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ ఆకస్మితంగా పర్యటించి గ్రామములో జరుగుతున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. అలాగే గ్రామ పంచాయతీ కి చెందిన రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఓ పారిశుద్ధ్య పనులపై గ్రామ కార్యదర్శి, సర్పంచ్ కు పలు సూచనలు, సలహాలు తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ నరేందర్, సర్పంచ్ బానోతు హీరాలాల్, పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు పాఠశాలలో స్ఫూర్తి ఫౌండేషన్ నోట్ బుక్స్ పంపిణీ




**కల్లూరు, జూన్ 23: ప్రజాజ్యోతి** కల్లూరు మున్సిపాలిటీ కప్పల బంధం రోడ్లోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్ఫూర్తి ఫౌండేషన్ చేయూత అందించింది పాఠశాలలో చదువుతున్న 80 మంది విద్యార్థులకు దాతల సహకారంతో ఒక్కొక్కరికి ఐదు చొప్పున మొత్తం 400 నోట్ బుక్స్ పంపిణీ చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ నివేదిత విద్యార్థులకు స్వయంగా నోట్ బుక్స్ అందజేశారు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వర్క రామారావు మాట్లాడుతూ విద్యార్థుల చదువుకు తోడ్పాటు అందించిన స్ఫూర్తి ఫౌండేషన్ కమిటీ సభ్యులకు దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఉబ్బన బాబు రావు, జల్ది రామకృష్ణ, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, ఉబ్బన వేణుబాబు, దామల దయాకర్ రావు, మలేఖ్యతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.